విశాలాంధ్ర

హైవే రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని బైపాస్ హైవే రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం ఆర్డీవో కే.సందీప్ కుమార్‌కు భూములు కోల్పోతున్న రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ హైవే బైపాస్ రోడ్డు నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న రైతులు నష్ట పరిహారం సంతృప్తికరంగా ఉందని కోర్టులో వేసిన అఫిడవిట్ ఫార్మ్‌ను కనిగిరి డివిజన్ ఆర్డీవో సందీప్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మాజీ అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ లతీఫ్, ధర్మ, నానీ, తిరుపతయ్య, నరసింహ, ఎల్లప్ప, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

పోలీసుల అడ్డగింతపై మండిపడ్డ ఎమ్మెల్యే స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం అనుమతులు తీసుకున్నప్పటికీ పోలీసులు అడుగడుగునా ఆంక్షలు పెట్టడం విడ్డూరంగా ఉందని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాలవీరంజనేయస్వామి ఆరోపించారు. సోమవారం సంగమేశ్వరం దేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ముందస్తు అనుమతి తీసుకున్నప్పటికీ పోలీసులు దారి పొడవునా ప్రజలను అడ్డుకోవడం మంచిపద్ధతి కాదన్నారు. పోలీసులు సూచించిన విధంగా తాము అన్నీ ఏర్పాటు చేసుకున్న తరువాత సభాస్థలిని ధ్వసం చేయడం వికృతమైన చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. చివరకు వన భోజనాల కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులకు సైతం భోజనాలు ఏర్పాటు చేయడం కొసమెరుపు.

రామలింగేశ్వర సన్నిధిలో ప్రత్యేక పూజలు

టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-రాచర్ల : గ్రామంలోని శివాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అయ్యప్ప స్వాములకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి మంత్రి సురేష్ రూ.50వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాధితునికి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. త్రిపురాంతకం మండలం అన్నసముద్రం బస్టాండ్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించిన సంగతి విధితమే. ఈ ప్రమాదంలో అన్న సముద్రం గ్రామానికి చెందిన బడిపాటి బెంజిమెన్ తీవ్రంగా గాయపడి గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి సురేష్ గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యులతో మాట్లాడారు. వైద్య ఖర్చులకోసం తక్షణమే సొంతంగా 50వేల రూపాయలు బాదిత కుటుంబానికి అందజేశారు. మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ భూలక్ష్మి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు శాఖ గ్రంథాలయ ఆవరణలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథ పాలకుడు ఎస్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండా ఎగరవేసి, అనంతరం నెహ్రూ చిత్రపటానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భూలక్ష్మి మాట్లాడుతూ మానవుని విజ్ఞానానికి గ్రంథాలయాలు ఖనిగా ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులకు గ్రంథ పాలకుడు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు, ఉప సర్పంచ్ వి సత్యనారాయణరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి, రిటైర్డ్ ఎంఆర్ఓ ఎం.రామయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గాదంశెట్టి సుబ్బారావు, మండల నెహ్రూ యూత్ అధ్యక్షులు బి పుల్లయ్య, గర్ల్స్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి శ్రీహరి చక్రవర్తి, వై పాపిరెడ్డి, పి ఎబినేజర్, పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

కార్తీక మాస వనభోజనాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని బొద్ది కూరపాడు గ్రామంలో ప్రత్యేక వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా కలసి కుల, మత, జాతి, వర్గాలకు అతీతంగా గ్రామంలోని గంగా పర్వత వర్ధిని సోమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా భక్తులు, మహిళా భక్తులు, వివిధ స్వాముల మాలాంకీతులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములు, ప్రత్యేక వనభోజనాలతో పాటు, అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలకు ప్రత్యేక వనభోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.150 కోట్లతో అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించండి

- రైతు ప్రయోజన కార్యక్రమాలపై నిర్లక్ష్యం వద్దు
- వైసీపీ రైతు పక్షపాతి ప్రభుత్వం
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం 150 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నుంచి ఆయన జిల్లా, నియోజక వర్గస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ ఏడాది నియోజకవర్గం మొత్తం మీద దాదాపు 150 కోట్ల రూపాయలతో పనులు చేపట్టే విధంగా అధికారులు ప్రణాళిక రూపొందించాలని అందుకు అవసరమైన అంచనాలు రూపొందించినట్లయితే తాను ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతానని మంత్రి చెప్పారు. ఇటీవల మంజూరైన తారు రోడ్లు ఇతర రోడ్ల మరమ్మతులకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలపై ఆయన పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. తారు రోడ్లను తక్షణమే పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు పురోగతిపై తాను సమీక్షిస్తానని మంత్రి అన్నారు. పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లతో అధికారులు ఎప్పటికప్పుడు మాట్లాడి వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రైతు భరోసా గ్రామ సచివాలయాలు హెల్త్ క్లినిక్ లు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన భవనాలను త్వరలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ పై జరిగిన ఈ సమీక్షలో ఎస్ ఈ కొండయ్య, ఈఈలు రమేష్ బాబు, డిఈ లు రవిప్రకాష్, సుబ్బారెడ్డి అన్ని మండలాల ఏఈలు పాల్గొన్నారు.

వైసీపీ రైతు పక్షపాతి ప్రభుత్వం

వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని మంత్రి సురేష్ అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గస్థాయిలో వ్యవసాయ కార్యక్రమాలపై ఆ శాఖ అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే పథకాల పట్లఅధికారులు నిర్లక్ష్యం వహించవద్దని మంత్రి అన్నారు. రైతు భరోసా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అని అన్నారు. ఈ క్రాప్ నమోదుపై ఆయన అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందించే ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని, ముఖ్యంగా దోర్నాల మండలంలో మార్కెట్ యార్డు గోడౌన్ లో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యర్రగొండపాలెం లో కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్లలో నిలువ చేసుకునేందుకు అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతు భరోసా కేంద్రాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో పండ్ల తోటలు సాగు చేస్తున్న రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ పరికరాలు, ముఖ్యంగా ట్రాక్టర్ లు పంపిణీ విషయంలో పురోగతి లేదని ఏడాదిగా నిర్లక్ష్యం గా ఉండటం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. రైతు గ్రూపు సభ్యులతో మాట్లాడి త్వరగా యాంత్రికరణ పరికరాలు పంపిణీ చేసేలా చూడాలన్నారు. జెడిఏ శ్రీనివాస్, ఏడిఏ నీరజ, ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి, అన్ని మండలాల వ్యవసాయధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు.

గ్రామాల్లో మౌలిక వసతులు ప్రభుత్వ లక్ష్యం

ఎంపీపీ గంగసాని, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : గ్రామాల్లో గ్రామాల్లో రోడ్ల డ్రైనేజీ మంచినీరు మొదలగు మౌలిక వసతులు కల్పించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబులు అన్నారు. సోమవారం మండలంలోని వీరభద్రపురం గ్రామంలో 18 లక్షలతో మంజూరైన ఇంటింటికి కొళాయి పైపులైన్ పనులకు సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు జెడ్పీటిసి చప్పిడి సుబ్బయ్యలతో కలిసి ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు పాద యాత్రలో ఇచ్చిన హామీలన్నిటిని 90 శాతం అమలు జరిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గోవిందయ్య, పూనాటి ప్రభాకర్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు స్వెటర్ల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి భవిత దివ్యాంగుల పాఠశాలలో సోమవారం విద్యార్థులకు శ్రీసాయి కృష్ణ వికలాంగుల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో హాస్పిటల్ పంపిణీ చేయడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా ఎంఈఓ ప్రసాదరావు నెహ్రూ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళు లర్పించారు. శ్రీ సాయి కృష్ణ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దోసపాటి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ,అనాథలకు, యాచకులకు ,దివ్యాంగులకు సంస్థ అండగా ఉండి సాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ ఉపాధ్యాయులు సుఖవిత, సైమన్, నియోజకవర్గ అధ్యక్షులు షేక్ ఖాజాపీర్, సభ్యులు మద్దిశెట్టి భారతి, షేక్ నాగుర్ బీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని సీఎస్‌పురం జడ్‌పి పాఠశాల మరియు గోగులపల్లి, సీఎస్‌పురం, అర్రివేముల తదితర గ్రామాల్లో సోమవారం జరిగిన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండలకేంద్రమైన సీఎస్‌పురంలోని ఎస్టీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకల్లో మండల అధ్యక్షులు మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంఈఓ జగన్నాథం ప్రసాదరావు పాల్గొన్నారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలబాలికలను మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఎంతో ఆప్యాయతగా చూసుకునేవారని అన్నారు. ఆయన జన్మదినాన్ని బాలలదినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు షేక్ నాయబ్‌రసూల్, మాలకొండయ్య, రామకృష్ణ, సతీష్, ఎంపీటీసీ తిరుపాలు, బోయ మడుగుల సర్పంచి బొట్ల చిరంజీవి, వైసీపీ నాయకులు నాగేంద్ర, జాని పాల్గొన్నారు.

మండల సమావేశం మమ అనిపించేసారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

విశాలాంధ్ర-బల్లికురవ : ప్రజా సమస్యలపై చర్చించి వాటికి పరిష్కారం మార్గాలు చూపటమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశాలు నేడు కేవలం అధికారులు తాము ముందుగా సిద్ధం చేసుకుని, తెచ్చుకున్న నివేదికలు చదివి వినిపించడానికి అన్నట్లుగా మారిపోయాయి. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బడుగు శ్రీ లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఇందుకు ఉదాహరణగా పేర్కొనక తప్పదు. ఎవరికి వారే అధికారుల తాము సిద్ధం చేసుకున్న పేపర్‌లోని నాలుగు లైన్లను చదవటం తమ పని అయిపోయిందన్నట్లుగా వెళ్లిపోయారు. ఆర్అండ్‌బి అధికారి మాట్లాడుతుండగా పలువురు సర్పంచులు రోడ్ల అధ్వాన్నంగా ఉన్నాయని, స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో రోడ్లు సైతం ఆక్రమించుకున్న ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. తక్షణమే ఆక్రమణలు తొలగించి రోడ్లు మరమత్తులు చేయించాలని కోరారు. ఎంపీడీవో సిహెచ్.కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లను త్వరితగతిన లబ్ధిదారులు పూర్తి చేసే విధంగా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు సారవ చూపాలన్నారు. ఈవోపీఆర్డి సీతామలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం పై సర్పంచులు ఎంపీటీసీలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జడ్పిటిసి చింతల అంజలి, వైస్ ఎంపీపీ ఇప్పల వెంకటసుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు హాజరయ్యారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ మండల విద్యాశాఖాధికారి తులసీ రామయ్య, రిటైర్డ్ ప్రధాన్షోధ్యాయులు ప్రసాదరెడ్డి హాజరైనారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. తులసీ రామయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరికి పఠనా శక్తి పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు దేశభక్తి గీతాల పోటీలను నిర్వహించారు. అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీ యూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుని షహెనా భాను, ఉపాధ్యాయుని జ్యోతి, గ్రంధపాలకుడు అహ్మద్ షరీఫ్, కెటిసి పాపారాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు సార్లు మంత్రి, ఐదు సార్లు ఎమ్మెల్యే ఎలా అయ్యావు?

- పేదల సమస్యలు ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలా..
- ఏ వ్యాపారం చేయని బాలినేనికి ఇన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి?
- నీ చరిత్రను బయటకు తీయటం మాకూ తెలుసు
- ఎమ్మెల్యే బాలినేనిపై దామచర్ల ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : పేదల సమస్యలపై కనీస అవగాహన లేని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి రెండు సార్లు మంత్రి, 5 సార్లు ఎమ్మెల్యే ఎలా అయ్యారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ధ్వజమెత్తారు. స్థానిక ఒంగోలు నియోజక వర్గం టిడిపి కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దామచర్ల మాట్లాడుతూ టిడ్కో గృహాల లబ్ధిదారులకు లోన్ ఇప్పించి వారి ద్వారా ప్రతి నెలా వడ్డీలు కట్టిస్తూ, వారికి ఇళ్లు అప్పగించకుండా, ఇప్పటికీ నిలిచిపోయిన నిర్మాణాలు చేపట్టకుండా ఎందుకు మోసం చేస్తున్నారని తాము ఎమ్మెల్యేని ప్రశ్నిస్తే సమాధానం చేప్పటం చేతగాని బాలినేని వ్యక్తిగత దూషణలకు దిగటం దారుణమన్నారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో పారదర్శంగా ఒంగోలులో రెండు ఫేజులలో 6వేలు పైచిలుకు ఇళ్లు ఇచ్చామన్నారు. అయితే టిడ్కో ఇళ్ల కోసం అప్లికేషన్లు దండిగా వచ్చాయన్నారు. మరో 10వేలు ఇళ్లు అవసమని గుర్తించామన్నారు. అందుకోసం అప్లికేషన్ పెట్టుకున్న అర్జీదారులు రూ.500 చెల్లించారని, అవి ఆనాడే టిడ్కో అకౌంట్లలోకి వెళ్లాయన్నారు. ఇవేమీ తెలియని ఎమ్మెల్యే పేదలకు ఇళ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఎదురుదాడి చేయటం ఏంటని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ఏం చేశారో చెప్పాలన్నారు. ఒంగోలుకు రిమ్స్ తామే తెచ్చామని ఇప్పటికి బాలినేని 25 సార్లు చెప్పారన్నారు. రాష్ట్రంలో 2006లో నాలుగు రిమ్స్ హాస్పిటల్‌లు మంజూరయ్యాయని, వాటిలో మూడింటిలో 2008లో ఎంబిబిఎస్ అడ్మిషన్లు ప్రారంభిస్తే ఒంగోలులో మాత్రం 2011లో అడ్మిషన్లు ప్రక్రియ ప్రారంభించారన్నారు. 2016లో మొదటి బ్యాచ్ బయటకు వచ్చిందన్నారు. అయితే అప్పటికీ రిమ్స్‌కు గుర్తింపు రాలేదని, దీంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడ్డారన్న విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే తాము ఢిల్లీ వెళ్లి మెడికల్ కౌన్సిల్‌తో మాట్లాడితే 2017లో రిమ్స్‌కు గుర్తింపు వచ్చిందన్నారు. అంత తప్ప రిమ్స్ వీరు కొత్తగా చేసిందేమీ లేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రిమ్స్‌లో స్టాఫ్ క్వార్టర్లు, విద్యార్థులకు హాస్టళ్లు, ఆడిటోరియం, మధ్నాహ్న భోజనం, ప్లాంటేషన్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆపరేషన్ థియేటర్ తామే నిర్మించామన్నారు. ప్లేట్‌లెట్ మిషన తెచ్చామన్నారు. అంతే కాకుండా రోగుల తాగునీటి ఇబ్బందులను గుర్తించి తమ స్వంత నిధులతో తాగునీటి ఆర్వోను ఏర్పాటు చేసి తమ తాతగారు మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు పేరు పెట్టామన్నారు.దీనికి వీరు రిమ్స్‌కే తమ తాత పేరు పెట్టారని ప్రచారం చేయటం ఎంత వరకు సబబన్నారు.జగన్‌లాగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును తొలగించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును పెట్టిన సంస్కృతి తమది కాదన్నారు. తాము అవినీతి డబ్బుతో బతకటం లేదన్నారు.తాము పుట్టుకతోనే వ్యాపార రంగంలో ఉన్న కుటుంబంలో పుట్టామన్నారు.తనకు 1972నుండే బ్యాంకు అకౌంట్ ఉందన్నారు. అప్పటి నుండితాము వ్యాపార లావాదేవీలు ఎటువంటి వ్యాపారం లేని, ఎటువంటి ఆదాయ వనరులు లేని బాలినేని స్పెషల్ విమానాలలో విదేశాలలో ఎలా తిరుగుతున్నారని, రూ. 1.50 కోట్ల విలువైన కారు ఎక్కడి నుండి వచ్చిందో చెప్పాలన్నారు. తాము అవినీతి సొమ్ముతో బతకటం లేదన్నారు. ఎప్పుడు బయట ప్రాంతాలలో ఉండే బాలినేనికి ఆయన కుమారుడు చేసే అరాచకాలు ఏం తెలుస్తాయిలే అని ఎద్దేవా చేశారు. అంతే కాదు శ్రీనివాస కళ్యాణానికి రూ.5 కోట్లు ఎక్కడి నుండి వచ్చాయో చెప్పాలన్నారు. గ్రానైట్ క్వారీల వద్ద తాము అవినీతి చేయటం లేదన్నారు. బాలినేని కి త్వరలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ బూషణ్, వైవి సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరావు, డాక్టర్ గుర్రాల రాజ్‌విమల్ తదితరులు పాల్గొన్నారు.

దేవాంగులు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదగాలి

విశాలాంధ్ర-చీరాల : దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చీరాల మండలం దేవాంగపురి పంచాయతీలో ఉన్న బట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ఉన్నత పాఠశాలలో దేవాంగ సంఘీయుల కార్తీక వన సమారాధన ఆదివారం వైభవంగా నిర్వహించారు. దేవాంగ విశ్వకుల గురువులు శ్రీ దయానందపురి మహాస్వామిజీకి మండలంలోని దేశాయిపేట శివాలయం వద్ద ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేశాయిపేట శివాలయం నుంచి స్వామివారిని ప్రత్యేకంగా పూలల్తో అలంకరించిన వాహనంలో ఆశీనులను చేసి మహిళలు కలశాలు చేబూని దంతంపేట,నీలకంఠపురం, ఆమోదగిరిపట్నం, దేవాంగపురి శివాలయాల మీదుగా సభా ప్రాంగణం వరకూ దేవాంగ శోభాయాత్ర కన్నులపండుగలా సాగింది. ఈ శోభాయాత్రలో ఆయా ప్రాంతాల దేవాంగ సేనాధిపతులుస్వామి వారికి పూలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కుల గురువులు సభా ప్రాంగణంలో కార్తీక దామోదర పూజ చేశారు. అనంతరం దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో దయానందపురి స్వామిజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిపూర్ణ మనసుతో ఆత్మజ్ఞానం పొంది పరమేశ్వరుని సేవలో తరించాలన్నారు. దేవాంగ ప్రజలు ఐక్యతతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగి ఉన్నతంగా జీవించాలన్నారు. మాజీ చీరాల ఎమ్మెల్యే సజ్జా చంద్రమౌళి విగ్రహం ఏర్పాటు అభినందనీయమన్నారు. సురేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డా. సజ్జా హేమలత, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డీకే. నాగరాజు, విశ్వంభరానందగిరి స్వామి, డాక్టర్ గౌరబత్తుని రవిబాబు, డాక్టర్ సజ్జా లీలావతి, విశ్రాంత జడ్జి ఎస్ నాగార్జున, గుత్తి మోహనరావు, పృధివి నాగేశ్వరరావు, బీరక సురేష్, నెల్లూరు, అమరావతి దేవాంగ సంఘ ప్రతినిధులు, గ్రామ సేనాధిపతులు, స్థానిక దేవాంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆస్తులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోండి

విశాలాంధ్ర-చీరాల : రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం వంద విలువకు పైబడిన స్థిరాస్తులకు అన్ని రకముల ఆస్తి బదలాయింపు దస్తవేజులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసిన దస్తవేజు వివాదరహితంగా ఉంటుందని సబ్ రిజిస్టర్ రాధ కృష్ణమూర్తి అన్నారు. సోమవారం వేటపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ జిల్లా రిజిస్టర్ మురళీ కృష్ణా మాట్లాడుతూ ఆస్తి దస్తవేజులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆ ఆస్తికి చట్టబద్ధమైన రక్షణ కల్పించ బడుతుందని, రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తి వివాద రహితంగా ఉంటుందని అన్నారు. ఆస్తి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు దస్తవేజులను పౌరులే తయారు చేసుకోవచ్చని,దీనికి గాను పబ్లిక్ డేటా ఎంట్రీ సదుపాయం కలదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల తహసీల్దార్ సంధ్యశ్రీ, ఎంపిడిఓ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నిరసన సెగ

- వలంటీర్ తొలగింపుపై ఆగ్రహం
- గడప గడప'కు రావద్దంటూ ధర్నా
- ఎస్సీ కాలనీలో దుంగలు అడ్డేసి నిరసన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో నిరసన సెగ తాకింది. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని, ఈ సందర్భంగా పలువురు ఆందోళనకారులు పేర్కొన్నారు. గ్రామంలోని 11వ క్లస్టర్ వలంటీర్ నక్కల నాగరేణును ఇటీవల వలంటీర్ విధుల నుంచి నిలిపివేశారు. దీంతో నాగరేణుతోపాటు ఆయన వర్గీయులు నిరసన తెలిపారు. అకారణంగా తమకు విధుల నుంచి తొలిగించారని పేర్కొన్నారు. ముందుగా గ్రామంలోని. ప్రాథమిక పాఠశాల వద్దకు గడప గడపకు హాజరయ్యేందుకు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు వచ్చారు. ఆయన రాకగురించి తెలుసుకున్న అసమ్మతి వాదులు పాఠశాల వద్ద రోడ్డుపై నిరసనకు దిగారు. దాదాపు గంటపాటు నిరసన కొనసాగింది. దీంతో విషయం తెలుసుకున్న సీఐ ఘటనా స్థలానికి చేరుకొని వారిని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే వారు ఒప్పుకోకపోవడంతో ఆందోళన కొనసాగింది. ఈ క్రమంలో పోలీసులు ఆందోళనకారులను ఓ వైపునకు బలంవంతంగా నెట్టేశారు. మరో వైపు నుంచి ఎమ్మెల్యే ఆయన వర్గీయులు గ్రామంలోని ఎస్సీకాలనీకి వెళ్లారు. అయితే ఆయా ఇళ్ల వద్ద కూడా ఆయనకు నిరసన సెగ తప్పలేదు. గ్రామంలోని చింతచెట్టు కూడలి, ఎస్సీ కాలనీలోకి ఎమ్మెల్యే టీజే ఆర్ రావద్దంటూ రోడ్డుపై దంగలు వేసి అడ్డుకున్నారు. ఇక మరికొంత మంది ఇళ్లకు తాళాలు వేసి వెళ్లారు. అయితే ఉద్రిక్తతల నడుమ ఎమ్మెల్యే తన కార్యక్రమానికి కొనసాగించారు. పోలీసులకు నిరసనకారులకు మధ్య తోపులాట ఉద్రిక్తతల నేపథ్యంలో నిరసనకారులకు పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. శాంతియుతంగా తాము నిరసన తెలుపుతుంటే ఈ క్రమంలో పలువురు యువకులు పోలీసులను అడ్డుకున్నారు. ఇక ఈ తోపులాటలో నల్లూరి సంతోషమ్మ అనే మహిళ స్పృహతప్పారు. సదరు మహిళను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఇక పోలీసులు కూడా ఆందోళన కారుకుల వివరాలు సేకరిస్తున్నారు.

ఎస్సీ ఎస్టీ ఉపప్రణాళిక కాల పరిమితిని తొలగించాలి

ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం- 2013 కాల పరిమితిని తొలగించి చట్టాన్ని శక్తి వంతం చేయుట కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ (ఉప ప్రణాళిక కేటాయింపులు, ఆర్థిక వనరుల వినియోగం) చట్టం 2019 నకు విధించిన పది సంవత్సరాల కాలపరిమితి 2023కు ముగియ నుంది. కాల పరిమితిని తొలగించి చట్టాన్ని శక్తివంతంగా కొనసాగించాలని, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పేరును ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలని, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రకాశం జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణ కమ్యూనిటీ మొబలైజర్ ఎమ్ . ఆదినారాయణ ,ముండ్లమూరు మండలం కమ్యూనిటీ మొబలైజ్ గోపవ బోయిన వెంకట రావు, దర్శి నియోజకవర్గ కమ్యూనిటీ మొబైల్ బ్లేజర్ గుంటూరు నాగమణి, దళిత గిరిజన మత్స్యకారుల సొసైటీ చైర్మన్ మేకల ఆదినారాయణ, యానాది సేవాసంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఈగ శ్రీనివాసరావు, సోమవారం నాగులుప్పలపాడు మండలం ఓమ్మెవరం గ్రామం నకు వచ్చిన సంతనూతలపాడు శాసన సభ్యులు టీజేఆర్ సుధాకర్ బాబుకి దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు టీజేఆర్ సుధాకరబాబు మాట్లాడుతూ కాలపరమితని తొలగించి ,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించి శక్తివంతంగా, సమర్థ వంతంగా పనిచేసేలా కృషి చేస్తామని వారన్నారు. డిబిఆర్సి సంస్థ చేస్తున్న కార్యక్రమాలు చాలా ఉపయోగకరమైనవి అని సంస్థ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ ని మరియు అసంస్థ కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దేవరపల్లి రమణ, తాళ్లూరి కోటేశ్వరరావు, నూకతోటి కోటేశ్వరరావు వివిధ మండలాల నుండి వచ్చిన ఎస్సీ ఎస్టీ బడ్జెట్ వాచ్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులు గుర్తించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా పనులను గుర్తించాలని తాళ్లూరు గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని సచివాలయం 1 నందు సోమవారం సర్పంచ్ చార్లెస్ సర్జన్ అధ్యక్షతన జాతీయ ఉపాధి హామీ పనుల గుర్తింపు పై ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చార్లెస్ సర్జన్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైతే అత్యవసరపంలో ఉన్నాయో వాటి మీద దృష్టి ఉంచి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి ప్రసన్న కుమార్, ఏపీవో భరద్వాజ్, ఈసీ ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకున్న బద్వేలు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అద్దంకి : ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామిని మంగళవారం కడప జిల్లా పద్వేలు శాసన సభ్యులు శ్రీమతి దాసరి సుధ దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ వేదపండితులు సుధకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

షుగర్ వ్యాధిగ్రస్తులు కాలిగాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ వై.సునీల్ కిషోర్

విశాలాంధ్ర-ఒంగోలు : షుగర్ వ్యాధి గ్రస్తులు కాలిగాయాల పట్ల అవగాహన కలిగి వుండాలని ఉషా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వై సునీల్ కిషోర్ అన్నారు. వరల్డ్ డయాబెటీస్ డేని పురస్కరించుకుని హాస్పిటల్ ఆవరణంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సునీల్ కిషోర్ మాట్లాడుతూ దేశంలో 69 మిలియన్ మంది ప్రజలు షుగర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు.వారిలో 15శాతం మంది కాలిగాయాలతో బాధపడుతున్నారన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులలో కాలిగాయాలు కావటానికి ప్రధానంగా రక్త ప్రసరణ తగ్గటం, కాలికి స్పర్శ తగ్గటం, పాదాలు అడుగుభాగంలో మార్పులు వచ్చి మొబిలిటీ తగ్గటం అని తెలిపారు. కొన్ని సార్లు షుగర్ వలన కాలు మొత్తం ఇన్ఫెక్షన్ రావటం, లేదా పాదాలకు గాయాలవ్వటం తరచూ జరుగుతుందన్నారు. కాలికి ఇన్ఫెక్షన్ వస్తే సరియైన సమయంలో వైద్యం చేయించుకోకపోతే ప్రాణాంతకమవుతుందన్నారు. కాలు వాయటం, నొప్పి రావటం, ఎర్రని గాయలు, జ్వరము రావటం వంటివి దీని లక్షణాలన్నారు. ఇటువంటి వారు అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యున్ని సంప్రదించాలన్నారు. ఇవి మందుల ద్వారాగాని, ఆపరేషన్ ద్వారాగాని నయం చేయవచ్చున్నారు. అరికాలిలో ముందు భాగానగాని, మధ్యభాగాన గాని, చివరి భాగంలోగాని గాయలు రావచ్చున్నారు. గాయాలు వత్తిడి వలన కూడా వస్తాయన్నారు. ఈ గాయలు షుగర్ వల్ల పాదాలలో బయోడైనమిక్స్ మార్పుల వలన వస్తాయన్నారు. దీనిని వత్తిడి తగ్గించే పాదరక్షల వాడకం వల్లగాని, ఆపరేషన్ ద్వారాగాని నివారించవచ్చున్నారు. ఆఫ్‌లోడింగ్ సర్జరీల ద్వార,స్కిన్ గ్రాఫ్టింగ్ ద్వారా, ఫ్లాప్ సర్జరీల ద్వారా షుగర్ వ్యాధి వలన ఏర్పడ్డ దీర్ఘకాలిక గాయలను తగ్గించవచ్చున్నారు. ప్రధానంగా షుగర్ వ్యాధి గ్రస్తులు ప్రతి రోజు పాదాలను నీళ్లు, సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. వేళ్ల మధ్య పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. చెప్పులు తప్పకుండా ధరించాలన్నారు. కాలికి మాయిశ్చరైజింగ్ క్రీమ్‌లను పూసుకుని పగుళ్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

'పేస్'లో అవుట్ కమ్ బేస్ ఎడ్యుకేషన్‌పై వర్క్‌షాప్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియు కాకినాడ ప్రొఫెసర్, ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ ఎన్‌బిఎలో పలు కీలక అంశాలైన అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్, పిఇఓ, పిఎస్ఓ, సిఓ, ఎటైన్‌మెంట్స్, రుబ్రిక్ వంటి పలు అంశాలపై అవగాహన కలిగించారు. ఉపాధ్యాయులు పలు సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఓబిఇపై వర్క్‌షాప్ నిర్వహించటం ద్వారా ఉపాధ్యాయులలో ఉన్న పలు సందేహాలను నివృత్తి చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్అండ్ ఎఫైర్స్ డాక్టర్ వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ కె రూప, డీన్ ఆర్ అండ్ డీ డాక్టర్ రామ చైతన్య పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : మన స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మండలంలోని గోపవానిపల్లె ఏబీఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే సందర్భంగా సోమవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. స్కూల్ హెడ్మాస్టార్ సుబ్బారావు, లోక్కు శరత్‌బాబు బొంత ప్రభాకర్, సుబ్బరాయుడు పాల్గొన్నారు. :

విద్యుత్ సరఫరాలో సమస్యలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యుత్తు సరఫరాలో సమస్యలు తలెత్తకుండా సిబ్బంది దృష్టి సారించాలని మండల విద్యుత్తు ఏఈ జె భూరాజు అన్నారు. స్థానిక విద్యుత్ ఉపకేంద్రంలో సోమవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏఇ.మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ వినియోగదారులకు నిరంతరంగా విద్యుత్తు అందించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున తీగలకు చెట్లు అల్లుకుపోయి ఉంటే వెంటనే తొలగించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కరెంటు తీగలు క్రిందకు వేలాడుతున్న వాటిని గుర్తించి పైకి లాగి సరి చేయాలన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కందిమల్ల వెంకటసుబ్బయ్య పదవి విరమణ చేయడంతో ఆ స్థానంలో దర్శి మండలం చందలూరులో అసిస్టెంట్ లైన్మెన్‌గా పని చేస్తూ పదోన్నతి పై ముండ్లమూరు లైన్మెన్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ బి శ్రీనివాసులు, డివిజన్ ప్రెసిడెంట్ పి వెంకటరెడ్డి, దర్శి రూరల్ ఏఈ బి వేణుగోపాల్, ఎల్ఐ సాంబయ్య, లైన్‌మాన్‌లు ఆంజనేయులు, కోటేశ్వరరావు, నాగరాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బేస్తవారిపేట శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి జింకా వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పొందవచ్చని, గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథపాలకుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ 15వ తేదీన వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. గురు స్వామి, సుకుమారి, గ్లోరీ చారమ్మ విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కంభం వైస్ ఎంపీపీ రామూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-బేస్తవారిపేట : కంభం మండల వైస్ ఎంపీపీ నల్లబోతుల రామూర్తి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

అంకిరెడ్డిపల్లె గ్రామంలో పలువురుని పరామర్శించిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : మండల సంజీవరాయునిపేట పంచాయతీ అంకిరెడ్డిపల్లె గ్రామంలో గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త గంగవరపు రమణారెడ్డి బైక్ ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకొనుచుండగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల కాలంలో మండల ఉపాధ్యక్షులు షేక్ షేక్షావలి గారి మాతృమూర్తి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ హుస్సేన్ (33) ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. వారితో పాటు పలువురు గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

బాలల్లో మంచి భావాలు పెంపొందించాలి

ఘనంగా బాలల దినోత్సవం

దొనకొండ:

అద్దంకి

ఒంగోలు

ముండ్లమూరు :

పెద్దదోర్నాల

యద్దనపూడి :

వెలిగండ్ల :

గిద్దలూరు :

సీఎస్‌పురం :

తర్లుపాడు :

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. క్విస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సూర్య కళ్యాణ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శంకర్,ప్రిన్సిపల్ కె. నాగరాజు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ జి. స్వాతి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి అయిన ఎస్. వేణుగోపాలరావు బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత తో పాటు, పిల్లలని కేవలం చదువుకే పరిమితం చేయకుండా,అన్ని రంగాల్లో రాణించాలంటూ ప్రత్యేకంగా జీవనోపాధికి సంబంధించిన రంగాల్లో చురుగ్గా రాణించాలంటూ పిల్లలను ప్రోత్సహించారు. తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు వారి పిల్లల యొక్క అభిరుచికి తగ్గట్టుగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక విశ్వభారతీ విద్యాలయంలో కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు మండల విద్యాధికారి ఎన్.సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చాచా జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం వేడుకగా జరుపుకుంటారన్నారు. ఆయన బాలలు పట్ల ఎనలేని ప్రేమను కనపరిచేవారని, చిన్నారులతో చేరి ఆప్యాయతగా ముచ్చటించేవారంటూ ఆయన జీవిత విశేషాలను వివరించారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చాచా నెహ్రూ వేషధారణతో, సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారి విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు, స్వీట్లు అందజేశారు. కార్య క్రమంలో కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డి విద్యార్థులున్నారు.

విశాలంధ్ర-అద్దంకి : భారత మొదటి ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్దులకు స్వీట్లు పంచిపెట్టారు.గ్రంథాలయ వారోత్సవాలను విశ్రాంత ఆర్జెడి దేవపాలన ప్రారంభించారు. కార్యక్రమంలో గంధపాలకుడు చుండూరి సుగుణారావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో

స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విశ్రాంత బ్యాంకు ఉద్యోగి కృష్ణసుభాని,స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ పేరం సుధాకరరెడ్డిలు విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. పాఠశాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు రూ 2లక్షలను ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి, రాఘవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి జాతి గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాల జడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలతో పాటు పోలవరం క్రాస్ రోడ్డు వద్ద గల వేదా ఫార్మసీ కళాశాలలోసోమ వారం బాలలదినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వి జ్యోతి, ఎం జాస్మిన్ హాజరైనారు. ప్రిన్సిపల్ కె పూర్ణచంద్రరావు మాట్లాడుతూ విద్యా ర్థులు విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణ మంచి అలవాట్లు నేర్చుకొని ఎక్కువ సమయం పుస్తక పఠనం చేసినట్లయితే విజ్ఞానం వస్తుందన్నారు. వైద్యాధికారిని వి జ్యోతి మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం స్నేహితునితో సమానం అంటారు. విద్యార్థి దశ నుంచే విజ్ఞానం అందించి వారికి సహాయపడాలన్నారు. వైద్యాధికారిణి ఎంజాస్మిన్ మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలకు పునరంకితంకావాలని. వేద ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ ఎంఎస్ఎస్ సుధాకర్ బాబు మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దీక్ష పట్టి దీక్షతో సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు నడిచిన భారతదేశ మొదటి ప్రధానమంత్రి పదవి చేపట్టారని ఆయన గుర్తు చేశారు ఈ కార్య క్రమంలో సుబ్బారావు, యోమలేశ్వర ఆచారి, వెంకటేశ్వరరెడ్డి, షేక్ హజరత్ ఆలీ, మేదరమెట్ల శ్రీనివాసరావు, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక గ్రంథాలయంలో సోమవారం గ్రంథ పాలకుడు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ పతాకావిష్కరణ దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక పతాకావిష్కరణ చేశారు. అనంతరం చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు డ్రాయింగ్ కాంపిటీషన్, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్, టీచర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యద్దనపూడి : బాల్యంలోనే బాలల్లో మంచి భావాలు పెంపొందించాలని ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్‌బాబు, సుభాషిణి, అనురాధ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : నేటి బాలలే రేపటి పౌరులు అని జెడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చింత విజయ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన బాలల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు, జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత గురువులైన ఉపాధ్యాయులదని వారిని విద్యార్థి దశ నుంచే విద్య వైపు వాళ్ళ హృదయాలను మరల్చాల్సినటువంటి బాధ్యత ఉందని ఎంతోమంది ఇదే పాఠశాల నుండి ఉన్నత శిఖరాలు అధిరోహించారని విద్య ప్రాముఖ్యత చాలా ఉందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలో నిర్వహించి ఎలికా రమణయ్య, బాబాయ్ ఎలిక వెంకటేశ్వర్లు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం జ్ఞాపకార్థం గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద జేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు గేయాలు ఆలపించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, ఎంఈఓ దాసు ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్, బి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, భారత నిర్మాతలు, జాతి సంపదలు అని, వారి బంగారు భవిష్యత్తుకు మనందరము కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాది మోడీ పిచ్చయ్య, కళాశాల ప్రిన్సిపల్ సుజాత, వార్డెన్ రామయ్య, కోర్టు సిబ్బంది వరలక్ష్మి, కాశి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో

జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని గిద్దలూరు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జేవి నారాయణ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ సుధాకర్, శిరీష మరియు ఆస్పత్రిలోని ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జెవి నారాయణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ సుధాకర్,, ఆస్పత్రి హెడ్ నర్సులు పార్వతి వీర లంకమ్మ, చిన్నపిల్లల విభాగం నర్సులు ఇలియాస్, లక్ష్మి, పేషెంట్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కేవీఎన్ఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కె.వి నర్సయ్య నగర్‌లో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా మన భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. హైస్కూల్ ప్లస్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎస్. వెంకటేశ్వర్లు, ఐద్వాజిల్లా సహకార దర్శి ఊసా రాజ్యలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇరగని మాధవరావు, కోవిలంపాడు గ్రామ ఉప సర్పంచ్ తీకనం బాబురావు, పీజీటీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక హిందూ ఎలిమెంటరీ పాఠశాల, గర్ల్స్ పాఠశాల విద్యార్థి విద్యార్థులకు నెహ్రూ జయంతి సందర్భంగా మండల నెహ్రూ యూత్ అధ్యక్షుడు బెడుదూరి పుల్లయ్య ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. హిందూ ఎలిమెంట్ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయుడు అల్లూరయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి నెహ్రూ చిత్రపటానికి, సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యూత్ మండల అధ్యక్షుడు బెడుదూరి పుల్లయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోండి

- తహశీల్దార్ ప్రభాకర్

విశాలాంధ్ర-చీరాల : విద్యార్థులను గ్రంథాలయాలకు అలవాటు చేసేందుకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం మంచి పరిణామమని విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చీరాల తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్ అన్నారు. సోమవారం చీరాల శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంధ పాలకురాలు ధనమ్మ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులలో విజ్ఞానం పెరుగుతుందని, గ్రంథాలయ వారోత్సవాలను తల్లిదండ్రులు విద్యార్థులకు పుస్తకాలు దగ్గర చేసేందుకు వినియోగించుకోవాలని అన్నారు. తదనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం చీరాల గవర్నమెంట్, ప్రయివేటు హైస్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పివి ప్రసాద్,అంజనీ కుమార్,సుబ్బరామయ్య, జిపివి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో లోక్ సభ స్పీకర్ ఓ బిర్లాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందిస్తున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

- విశాలాంధ్ర, ఒంగోలు

రమేష్ సంఘమిత్రలో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక రమేష్ సంఘమిత్ర హాస్పిటల్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 133వ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గుంటూరు ఆక్స్‌ఫర్డ్, నెక్స్ట్ జెన్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం పీడియాట్రిక్ డాక్టర్ పి వీరభద్రయ్య గాయపడినప్పుడు, అత్యవసర సమయాలలో నిర్వహించాల్సిన విధి విధానాలను, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లో ఉండాల్సిన వస్తువుల గురించి, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు వ్యాక్సియేషన్‌ల గురించి అవగాహన కలిగించారు. అనంతరం హాస్పిటల్‌లో జరిగే నిత్య సేవల గురించి విద్యార్థులకు తిప్పి చూయించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిఇఓ హరికుమార్ రెడ్డి విద్యార్థులకు హాస్పిటల్ అంటే ఉన్న భయాలను తొలగించేందుకు సంభాషించారు.

విద్యార్థులకు ఉచిత డెంటల్ క్యాంప్

విశాలాంధ్ర-ఒంగోలు : చిల్డ్రన్స్ డే సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డు క్లాపేటలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాలల దినోత్సవం సందర్భంగా హాస్పిటల్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత డెంటల్ క్యాంపు నిర్వహించారు ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని స్థానిక పదకొండవ డివిజన్ కార్పొరేటర్ గంగవరపు ప్రవీణ్ కుమార్ ప్రారంభించి మిస్ డెంటిస్ట్ హాస్పిటల్ వారు సెయింట్ మేరీస్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు అలాగే మిస్ డెంటిస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రధాన వైద్యురాలైన డాక్టర్ సుస్మిత సింగ్ విద్యార్థినీ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి విద్యార్థులు దంతాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పండ్లు శుభ్రంగా తోమటం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు తల్లిదండ్రులు పిల్లల దంతాల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బి జ్యోత్స్న పాల్గొని విద్యార్థులు దంతాలను పరీక్షించారు ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్ నోబుల్ చరియన్, ఏబీఎం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ టి ఎస్ ఎస్ సింగ్, టి పరిమళ రత్నం, ఏబీఎన్ జూనియర్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ జి మోజెస్ సదానందం తదితరులు పాల్గొన్నారు బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల అనగా నవంబరు నెలాఖరు వరకు బాల బాలికలకు ఓపి ఉచితంగా చూడబడనని తెలియజేశారు. కనుక ఏనుగు చెట్టు వద్ద గల తాతా బిల్డింగ్స్ సమీపంలో మిస్ డెంటిస్ట్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల నందు గల ఈ అవకాశాన్ని బాలబాలికలు అందరు వినియోగించుకోవలసినదిగా కోరారు.

'విజయశ్రీ'లో షుగర్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు : దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ సొసైటీ, విజయశ్రీ హాస్పిటల్‌ల ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్ ఆవరణంలో ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ షుగర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పిస్తూ షుగర్ వ్యాధి దీర్ఘకాలికమైన వ్యాధి అన్నారు.దీనిని ముందుగా గుర్తించి తగు వైద్యం తీసుకోవటం ద్వారా దీని ద్వారా వచ్చే కిడ్నీ, నరాలు, కంటి,గుండె సంబంధమైన వ్యాధుల బారీన పడకుండా నివారించవచ్చన్నారు. విజయశ్రీ హాస్పిటల్ అధినేత డాక్టర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా 54 కోట్ల మంది ప్రజలు షుగర్ వ్యాధి బారీన పడి బాధపడుతున్నారన్నారు. వచ్చే 10ఏళ్ల కాలంలో మరో 10 కోట్ల మంది ఈ వ్యాధిబారీన పడే అవకాశం వుందన్నారు. కొన్ని కోట్ల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ వ్యాధికారణంగా మరణిస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది షుగర్ వ్యాధిగ్రస్తులు ఇండియాలో ఉన్న కారణంగా షుగర్ వ్యాధి రాజధాని భారతదేశం అని పిలుస్తారన్నారు. ఈ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, ఆమని, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రంథాలయ వారోత్సవాలను పిఇఓ సామన సుబ్బారావు ప్రారంభించారు. ఈ నెల 14 సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వారోత్సవాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలు గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు. విద్యాశాఖ అధికారి దాసు ప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమంది మేధావులు గ్రంథాలయాలు ఉపయోగించుకొని గొప్ప గొప్ప స్థాయిలకు వెళ్లారని తెలిపారు. ఈ వారోత్సవాలు ఈ నెల 20 వరకు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంథపాలకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు టి రామిరెడ్డి, కేజీబీవీ పాఠశాల అధ్యక్షులు కే గోపాల్, కేజీబీవీ ఎస్ఓ డివి కొండమ్మ గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు, ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే..

విశాలాంధ్ర-రాచర్ల : బాలల దినోత్సవ సందర్భంగా రాచర్ల స్పందన ఉన్నత పాఠశాల మరియు యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. విద్యతో పాటు అన్ని రంగాలలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థిని విద్యార్థులను పి.ఆర్.టి.యు సంఘ పక్షాన గౌరవ భారత ప్రధానమంత్రిచే ప్రశంసలు పొందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్‌రెడ్డి, మెమొంటోలతో సత్కరించారు. భావి భారత పౌరులు విద్యార్థులే కనుక వారిలో విద్యతోపాటు క్రమశిక్షణ, జాతీయభావము, సేవా దృక్పథము విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులలో పాఠశాల స్థాయి నుండే విద్యతో పాటు క్రమశిక్షణ కలిగిన మంచి పౌరులుగా తయారుకావలనే ఉద్దేశంతో వారిని ప్రోత్సహించాలనే సంకల్పంతో విద్యార్థులను సత్కరించడం అయినది. సత్కరింపబడిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

న్యూమోనియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

న్యూమోనియాపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాలప్రజలు న్యూమోనియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ముండ్ల మూరుప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని వి జ్యోతి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నవంబర్ 12 నుండి ఫిబ్రవరి 28 వరకు జరిగే న్యూమోనియా వారోత్సవాల కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ చిన్నారులకు జ్వరము జలుబు దగ్గు ఉండడం వలన న్యూమోనియా వచ్చే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యంపై అశ్రద్ధ వహించకుండా ఉండాలన్నారు. దీనివలన ఆకలి మందగించడం ఊపిరి వెంట వెంటనే తీసుకోవడం వలన ప్రక్కట ఎముకలు కదలడం చర్మం లోపలికి పోతుందంటారు. బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవాలంటే న్యూమోనియా లక్షణాలను వెంటనే గుర్తించాలన్నారు. వైద్యాధికారి.యం జాస్మిన్ మాట్లాడుతూ న్యూమోనియా సోకిన వారిలో ఏమీ తినక పోవడం. త్రాగకపోవడం ఉండేవారిని గుర్తించి ప్రాథమిక దశలోనే ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి వైద్య సేవలో అందించాలన్నారు. సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఈ వ్యాధి ఉన్న వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరావు, సుబ్బారావు, వెంకటేశ్వరరెడ్డి, యమలేశ్వరాచారి, సిహెచ్‌ఓ నారాయణరావు, హెల్త్ విజిటర్ కన్యాకుమారి, మాధవి, ప్రసాదు, నాగార్జున, యుగంధర్, సిహెచ్ దిలీప్, సురేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అరచేయి అడ్డుపెట్టి దామచర్ల కుటుంబాన్ని ఆపలేరు

ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక సంగమేశ్వరం గుడి వద్ద జరిగిన వనభోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ అరచేయి అడ్డుపెట్టి దామచర్ల కుటుంబ వెలుగును అపాలనుకోవడం మూర్ఖత్వం అని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాలవీరంజనేయ స్వామి అన్నారు. పొన్నలూరు మండలంలోని సంగమేశ్వరం దేవాలయం వద్ద సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజనాల కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్‌కి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీ వంగలపూడి అనితకి, ప్రకాశం జిల్లా టీడీపీ పరిశీలకులు మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీకి, మాజీ శాసనసభ్యులు కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉగ్ర నరసింహారెడ్డికి, మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి కందుల నారాయణరెడ్డికి, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావుకి, తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి, ఎమ్మెల్యే స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు జీవనాడి అయిన సంగమేశ్వరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టినట్లు వ్యవహరిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రాజెక్టును పూర్తి చేసే భాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ఆయన అన్నారు. వైసీపీ కి పేటియం బ్యాచ్ ఉన్నట్లు నియోజకవర్గంలో ఫైడ్ ఇంచార్జిలు వస్తున్నారని ఎద్దేవా చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసులతో టీడీపీ సభను ఆడుకుంటామని చెప్పడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్య మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి పాటుపడింది దామచర్ల కుటుంబం అని భవిష్యత్తు లో ఆలయ అభివృద్ధికి తమ కుటుంబం కట్టుబడి ఉంటుందన్నారు. వనభోజనాల కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ సత్య కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఏదయినా ప్రశాంతత ఉన్న నియోజకవర్గం అంటే కొండపి అని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వానికి అక్రమ అరెస్ట్‌లు చేపించడం, అక్రమ కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి మీద ధ్యాస లేదన్నారు. ముందుగా పొన్నలూరు మండల కేంద్రం లోని ఎన్టీఆర్, దామాచర్ల విగ్రహాలకు రాష్ట్ర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రిముఖ సంగమమైన ఆ సంగమేశ్వరిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే స్వామి

బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం ఎడవల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవం వేడుకలు ప్రత్యేకంగా జరిగాయి. చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు. విద్యార్థులను ప్రత్యేకంగా అలంకరించిన ఉపాధ్యాయిని బషీరున్నిసా బేగంకు అందరు అభినందించారు. అనంతరం పాఠశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, నాయబ్ రసూల్, ఆదినారాయణ, కొండారెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ అందరికీ స్ఫూర్తి కావాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : నవభారత నిర్మాత స్వతంత్ర భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ అందరికీ స్ఫూర్తిగా ఉండాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డిలు కోరారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, ఎంఈఓ గురజాల సుబ్బయ్య, ఈఓఆర్ డి ప్రసన్న కుమార్, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, సర్పంచులు ఎస్.కె కాలేశావలి, శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పులి వికాస్, అంజిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన తాళ్లూరులోని శ్రీ సరస్వతి హై స్కూల్ నందు విద్యాసంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బొల్లా ఆంజనేయులు మృతికి పమిడి సంతాపం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బొల్లా ఆంజనేయులు మృతికి దర్శి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ సమన్వయకర్త పమిడి రమేష్ నివాళులర్పించారు. ఆదివారం విద్యుదాఘాతంతో ఆంజనేయులు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పమిడి రమేష్ సోమవారం ఆంజనేయులు ప్రార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి మానం రమేష్ బాబు ,వల్లభనేని సుబ్బయ్య, మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్, రామభద్రపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎస్‌కె అన్వర్ భాష, ఇతర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్ర సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-మార్టూరు : మార్టూరు సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులకు, రైతు భరోసా కేంద్రం సిబ్బందికి జిల్లా వ్యవసాయ అధికారి, అబ్దుల్ సత్తార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామ రైతు భరోసా కేంద్రం సిబ్బంది అందరూ రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. రబీ పైరు నమోదుకు సంబంధించి రైతుల వద్ద నుండి సమాచారం ముందుగానే సేకరించి రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పైరు నమోదుకి సంబందించిన యాప్ అందుబాటులోకి రాగానే పైరు నమోదు చేయాలని తెలిపారు. పైరు నమోదులో ఎటువంటి పరబాట్లకు ఆస్కారం ఇవ్వకుండా నమోదు చేయాలని తెలిపారు. అలాగే పీఎం కిసాన్ ఈ కేవైసీకు ఈ నెల 20వ తేదీ వరకు గడువు ఉన్నందున వెంటనే రైతుల్ని గుర్తించి వారి ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు.

కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మోక్ష రామలింగేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక సోమవారం యోగివేమన రెడ్ల సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలను వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యోగి వేమన రెడ్ల అన్నసత్రం అధ్యక్షులు మారం వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో భక్తులకు వన భోజనాలు ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అలాగే అన్నదాన కార్య క్రమానికి సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అని అన్నారు. ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి సంయుక్త కార్యదర్శి సంజన బక్కిరెడ్డి, కోశాధికారి మస్తాన్‌రెడ్డి, అంబటి వీరారెడ్డి పాల్గొన్నారు.

బాలల దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : గోల్డ్ ఇండియా వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గిరిజన గురుకుల విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బాలలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి రిటైర్డ్ వార్డెన్ టిసిహెచ్ చెన్నయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ తహసీల్దార్ మూడవంచు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిలను శిల్పంగా మార్చే శక్తి శిల్పికి ఎలా ఉందో స్కూల్లో ఉపాధ్యాయుడు కూడా శిల్పిలాంటి వాడేనన్నారు. కార్యక్రమంలో గోల్డ్ ఇండియా వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జిపి వెంకటేశ్వర్లు ఫిజికల్ డైరెక్టర్ సుభాషిని మాట్లాడారు. గోల్డ్ ఇండియా వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఎం సుబ్బారావు, ఎన్ ప్రభుదాస్, ఎన్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విజయాల సాధనకు పుస్తక పఠనం ఒక్కటే మార్గం

సబ్ కలెక్టర్ సేధుమాధవన్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : విజ్ఞాన సముపార్జన ద్వారా ఉన్నత విజయాల సాధనకు పుస్తక పఠనం ఒక్కటే మార్గమని, విద్యార్థులు ప్రాథమిక దశ నుండే గ్రంథాలయాలను వినియోగించుకోవాలని మార్కాపురం సబ్ కలెక్టర్ ఎస్ సేధుమాధవన్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం ఉదయం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జాతీయ పతాక ఆవిష్కరణ చేసి సబ్ కలెక్టర్ ప్రారంభించారు. విద్యావేత్త డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమ ప్రారంభ సభలో మార్కాపురం పురపాలక సంఘం అధ్యక్షులు చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ విశిష్ట లతిథిగాను, సబ్ కలెక్టర్ ముఖ్య అతిథిగాను పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ఏర్పాట్ల పట్ల సేధుమాధవన్ సంతృప్తి వ్యక్తం చేశారు. చైర్మన్ బాలమురళీకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయానికి త్వరలో మంచి రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని, పట్టణ ప్రజలందరూ గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. విద్యావేత్త డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల మాత్రమే వివేకము, సామాజిక అవగాహన అలవడతాయన్నారు. సీనియర్ పాత్రికేయుల ఒరుగంటి మల్లిక్ మాట్లాడుతూ పిల్లలు మార్కులు యంత్రాలుగా కాకుండా జ్ఞానవంతులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. డివిజన్‌లో డెవలప్‌మెంట్ ఆఫీసర్ సాయికుమార్ తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాధికారి బి రాందాస్‌నాయక్, ఉపాధ్యాయులు పిన్నిక ప్రసాద్, ఎన్ ఉమాదేవి, పురప్రముఖుల పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు స్ఫూర్తి నింపుతూ ప్రసంగించారు. శ్రీసాధన డిగ్రీ కల్యాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ సంచాలకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రంధ పాలకులు డివి సుబ్బారెడ్డి వందన సమర్పణ చేసారు. నేటి నుండి ఆరు రోజుల పాటు జరిగే వివిధ పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని డివి సుబ్బారెడ్డి పిల్లలకు సూచించారు.

యువతతో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

- గంటా అంజిబాబు

విశాలాంధ్ర-చీరాల : చీరాల అభివృద్ధి మొత్తం గతంలో రోశయ్య హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిందని, తరువాత వచ్చిన తెదేపా, ఇప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ చీరాలకు చేసిన అభివృద్ధి సూన్యమని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు అన్నారు. చిరాలలోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాపట్ల జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌కు బలం తీసుకురావాలిసిన బాధ్యత యువకులమీద ఉందని, బీజేపీ ప్రభుత్వం ప్రజలను కుల,మతాల కోసం రెచ్చగొడుతుంటే,రాహుల్ గాంధీ దేశ ప్రజలను ఏకం చేయాలని భారత జోడో యాత్ర చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ వెనుక బడిన మాట వాస్తవమేనని,ఇప్పుడు పరిపాలిస్తున్న పార్టీలు అన్ని కాంగ్రెస్ పార్టీ వేస్తున్న రోడ్ల మీద నడుస్తున్నారని,ఇప్పుడు పరిపాలిస్తున్న రెండు పార్టీలు అభివృద్ధి చేసినది సూన్యమనిఅన్నారు. మన యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వలేని ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాలించే అర్హత లేదని,ఇలాంటి పార్టీలను వెంటనే ఇంటికి పంపాలని అన్నారు. చీరాలలో దళిత వర్గానికి చెందిన వ్యక్తి సలగల బెంజిమెన్ ను పార్లమెంట్ కు పంపిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీదేనని,బడుగు బలహీన వర్గాల వారిని అసెంబ్లీకి , పార్లమెంట్ కు పంపిన ఘనత కాంగ్రెస్ దేనని,త్వరలో బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ కమీటీ,బాపట్ల నియోజకవర్గ కమిటీ,చీరాల నియోజకవర్గ కమిటీ, మహిళా కమిటీలను నియమించడం జరుగుతోందని, ఈ కార్యాక్రమానికి జెడి శీలం,సాకే శైలజానాథ్ హాజరౌతారని ఆ కార్యక్రమ బాధ్యతలు పూర్తిగా దేవరపల్లి రంగారావుకు అప్పగించడం జరిగిందని, అతని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. త్వరలో బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీల స్థలాలు ఎంతకు కొన్నారో, ఎంత బిల్లు పెట్టి దోచుకున్నారో అనేది ప్రజలకు తెలియజేస్తామని, అదేవిధంగా జనవరి నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామీణ క్రీడలు ప్రారంభిస్తామని, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ఉత్సాహపరిచేందుకు గతంలోనే ఎప్పుడూ లేని ఈ వినూత్న కార్యక్రమాన్నీ బాపట్ల జిల్లా లో మొదటగా తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడు దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి పార్టీకి పునర్వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో రాష్ట్ర కమిటీ,గంటా అంజిబాబు ఆదేశాలమేరకు సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించటం జరిగిందని, అందుకోసమే పార్టీలో యువకులను తీసుకురావాలని యువజన కాంగ్రెస్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని, కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని యువతను ప్రోత్సాహించడం జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అనంతరం పర్చూరు నియోజకవర్గ నాయకులు శివయ్య మాట్లాడుతూ చీరాల అంటే కాంగ్రెస్,కాంగ్రెస్ అంటే చీరాల అనే విధంగా దేవరపల్లి రంగారావు పనిచేస్తున్నారని అన్నారు. ఈ సారి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపిసిసి మెంబర్ అలీంబాబు మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలతో స్వాతంత్ర్యము తెస్తే నేడు బిజెపి అనుభవిస్తూ దేశాన్ని నాశనం చేస్తుందని అన్నారు. మైనారిటీ రాష్ట్ర సెల్ ఉపాధ్యక్షుడు అలీ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేస్తున్న భారత జోడో యాత్రను విజయవంతం చేయాలని, మరలా రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని దానికోసం మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు పఠాన్ రాజేష్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బన్నీ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి దేవరపల్లి అరవింద్,శీలం సాగర్, మంకెన మణి బాబు,రామస్వామి, సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవం ఘనముగా జరుపుకున్నారు. పిల్లలకు వివిధ ఆటపాటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్వీట్లు పంచిపెట్టారు బాలల దినోత్సవం విశిష్టతను తెలియజేశారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాల సంఘం కన్వీనర్ బత్తుల పరిమళాదేవి ఆధ్వర్యంలో పర్యావరణం అనే అంశంపై వ్యాసరచన, అలాగే కబడ్డీ, కోకో, స్కిప్పింగ్, డ్రాయింగ్, పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన 36 మంది విద్యార్థులకు బహుమతులు ప్రథనోత్సవం జరిపారు. జనవిజ్ఞాన వేదిక కనిగిరి డివిజన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ టి.చెన్న కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాలికలు రంగాలలో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. కార్యక్రమములో కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ డి శైలజ, ఇద్వా అధ్యక్ష కార్యదర్శులు భానుమతి, ఖాదరున్నిషా, కే దన లక్ష్మి, రజియా, అంకమ్మ పాల్గొన్నారు.

నా భూమిని నాకు ఇప్పించండి సార్

విశాలాంధ్ర-పామూరు : పట్టణానికి చెందిన గోస్ట్ దయాసాగర్ రావు అను వ్యాపారి తన భూమిని ఆక్రమించి నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని నుచ్చుపొద గ్రామానికి చెందిన కాటం నాగరత్తమ్మ సోమవారం స్పందనలో తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. మాది వలస జీవితం, గ్రామంలో బలగం లేదని గమనించిన గోస్టు దయాసాగర్ రికార్డులలో తన పూర్వీకుల పేరు ఉన్నదని, రెవిన్యూ వారిని మభ్యపెట్టి తన పేరు మీద ఆన్లైన్ చేపించుకున్నాడు. గోస్టు కుటుంబంలో ఎవరిని అడిగినా మా పూర్వీకులు ఆ పొలంను అమ్మేసారని కక్కిన కూటికి మేము ఆశ పడమని చెపుతున్నారు. నుచ్చుపొద గ్రామంలో బహిరంగ విచారణ జరిపి మా పత్రాలను పరిశీలించి నా భూమిని నాకు ఇప్పించవలసిందిగా తహసీల్దార్‌ను కాటం నాగ వినతిపత్రంలో కోరడం జరిగింది.